సాక్షి
తూర్పుగోదావరి


ఆదివారం । 28 । ఏప్రిల్ । 2024



పెన్‌టాస్టిక్

ఇప్పటి వరకూ పాఠశాలల్లోని విద్యార్థులకు చైల్డ్ ఐడీ కేటాయించిన విద్యా శాఖ ఇకపై పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్ (పెన్) ఇవ్వాలని నిర్ణయించింది.

8లో



5,950 క్యూసెక్కుల విడుదల

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి శనివారం తూర్పు డెల్టాకు 1,500, మధ్య డెల్టాకు 1,100, పశ్చిమ డెల్టాకు 3,350 క్యూసెక్కుల చొప్పున గోదావరి నీటిని విడుదల చేశారు.

గరిష్ఠం/కనిష్ఠం 43.5° / 26.0°

	గరిష్ఠం	కనిష్ఠం
రాజమహేంద్రవరం	43.5	26.0
కాకినాడ	39.6	27.0
అమలాపురం	40.0	26.0

న్యూస్‌రీల్

అవినీతిని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా..

పురందేశ్వరికి
హోం మంత్రి తానేటి వనిత సవాల్



యర్నగూడెంలో మాట్లాడుతున్న మంత్రి వనిత

దేవరపల్లి: కొవ్వూరు ఇసుక రవాణాలో ఒక్క రూపాయి తనకు చేరిందని నిరూపించినా రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత విపక్ష కూటమి నాయకులకు సవాల్ విసిరారు. మండలంలోని యర్నగూడెం బస్టాండ్ సెంటర్లో శనివారం రాత్రి నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మంత్రి వనిత టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నేతలపై ధ్వజమెత్తారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఆ పార్టీ రాజమహేంద్రవరం లోక్‌సభ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి ఇటీవల యర్నగూడెం ఎన్నికల ప్రచార సభలో తనపై అనేక తప్పుడు ఆరోపణలు చేశారని వనిత అన్నారు. తన స్వగ్రామం యర్నగూడెం అని తెలుసుకుని లేనిపోని అసత్యాలను పురందేశ్వరి మాట్లాడడం బాధాకరమన్నారు. పక్క జిల్లాలో తనకు ఆస్తులు ఉన్నట్టు పురందేశ్వరి ఆరోపించారని, దయచేసి ఆస్తుల పత్రాలు తనకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరో ఇచ్చిన స్క్రిప్టు చదవడం కాదని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని వనిత హితవు పలికారు. ఎన్నికల్లో ఎదుర్కోలేక తనపై బురద చల్లే ఉద్దేశంతో అవినీతి ఆరోపణలు చేస్తున్నారని ఆమె అన్నారు. మరొక 17 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వనిత తెలిపారు.

పాలిసెట్‌కు 88.74 శాతం హాజరు



పరీక్ష రాసి వస్తున్న విద్యార్థులు

రాజమహేంద్రవరం రూరల్: పాలిటెక్నిక్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించిన పాలిసెట్ జిల్లాలో శనివారం ప్రశాంతంగా జరిగింది. రాజమహేంద్రవరం, పరిసర ప్రాంతాల్లోని వివిధ విద్యా సంస్థల్లో ఏర్పాటు చేసిన 11 పరీక్ష కేంద్రాల పరిధిలో 5,377 మందికి గాను 4,772 మంది అభ్యర్థులు (88.74 శాతం) హాజరయ్యారు. ఈ పరీక్షకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ పరీక్ష నిర్వహించారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. అన్ని కేంద్రాల వద్ద విద్యార్థులను పూర్తి స్థాయిలో తనిఖీ చేసిన తరువాతే అనుమతించారు. హాల్ టికెట్, పెన్ను, పెన్సిల్ మినహా ఇతర ఎటువంటి సామగ్రిని కేంద్రాల్లోకి అనుమతించలేదు. ఎండ తీవ్రత ఎక్కువ ఉండటంతో పరీక్ష కేంద్రాల వద్ద చల్లని నీరు అందుబాటులో ఉంచారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఎక్కడా ఎటువంటి అవాంతరాలూ లేకుండా పరీక్ష జరిగిందని పాలిసెట్-2024 జిల్లా కో ఆర్డినేటర్, బొమ్మూరు జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వి.నాగేశ్వరరావు తెలిపారు.

డీసెట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

రాజమహేంద్రవరం రూరల్: డైట్, ప్రైవేటు డిప్లొమా ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కళాశాలల్లో డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. బొమ్మూరులోని జిల్లా ప్రభుత్వ విద్యా శిక్షణ సంస్థ (డైట్) ప్రిన్సిపాల్ ఏఎం జయశ్రీ శనివారం ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. వచ్చే నెల 9వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలన్నారు. వివరాలకు హెచ్‌టీటీపీఎస్://సీఎస్ఈ.ఏపీ.జీఓవీ.ఇన్, హెచ్‌టీటీపీఎస్://ఏపీడీఈఈసీఈటీ.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్లను సందర్శించాలని సూచించారు.

రికార్డు స్థాయికి పొగాకు ధర

దేవరపల్లి: మార్కెట్‌లో వర్జీనియా పొగాకు ధర గరిష్ట స్థాయికి చేరుకుంది. ఎవరూ ఊహించని విధంగా పొగాకు ధరలు పలుకుతున్నాయి. ఇరవై రోజుల క్రితం కిలో గరిష్ట ధర రూ.240 మాత్రమే ఉండగా, శనివారం అది ఏకంగా రూ.341గా పలికింది. అంటే 20 రోజుల వ్యవధిలోనే కిలోకు రూ.100 ధర పెరిగింది. రోజుకు కిలోకు రూ.15 నుంచి రూ.17 వరకూ పెరుగుతూ వస్తోంది. పొగాకు బోర్డు రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని ఐదు వేలం కేంద్రాల్లో కిలో గరిష్ట ధర రూ.341, కనిష్ట ధర రూ.235, సగటు ధర రూ.253.97గా పలికింది. మరో వారంలో ఈ ధరలు మరింతగా పెరుగుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వేలం కేంద్రాలకు 4,987 బేళ్లు అమ్మకానికి రాగా, 4,135 బేళ్లు కొనుగోలు చేసినట్టు రీజినల్ మేనేజర్ ఎం.ఆదిశేషయ్య తెలిపారు.

మేనిఫెస్టివల్



- వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం
- వైఎస్ జగన్ చెప్పారంటే చేస్తారంటున్న ప్రజలు
- తు.చ. తప్పకుండా అమలు చేస్తారని విశ్వాసం

సాక్షి, రాజమహేంద్రవరం: ఆయన మాట ఇచ్చారంటే కచ్చితంగా చేసి తీరుతారని ప్రతి ఒక్కరూ నూరు శాతం నమ్ముతారు. చెప్పారంటే.. చేస్తారంతే అనే మాట ఆయన విషయంలో అక్షరాలా నిజమని విశ్వసిస్తారు. గడచిన ఐదేళ్లలో ప్రభుత్వాధినేతగా ఆయన అమలు చేసిన విధానాలు, ఆచరణే అందుకు గీటురాయి. అందువల్లనే ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శనివారం విడుదల చేసిన పార్టీ ఎన్నికల మేనిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ప్రతిపక్ష నేతగా 2019 ఎన్నికలకు ముందు నిర్వహించిన ప్రజాసంకల్ప యాత్రలో ప్రజల కష్టాలు, కడగండ్లను కళ్లారా చూసిన ఆయన.. అప్పట్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం పైగా అమలు చేసి చూపించారు. ఏరు దాటిన తరువాత తెప్ప తగలేసిన చందంగా వ్యవహరించిన 'పచ్చ' పాలకులు 2014 ఎన్నికల మేనిఫెస్టోను ఏకంగా ఆ పార్టీ వెబ్‌సైట్ నుంచే మాయం చేసేశారు. దీనికి భిన్నంగా 2019 ఎన్నికల వేళ కేవలం రెండు పేజీలతో విడుదల చేసిన మేనిఫెస్టో ద్వారా ప్రజల అభ్యున్నతి, ఆర్థికాభివృద్ధి చేపట్టిన ఏకైక సీఎంగా జగన్ ప్రజల మదిలో నిలిచిపోయారు. మేనిఫెస్టోను ఒక భగవద్గీత, ఒక బైబిల్, ఒక ఖురాన్‌లా భావించి, అందులో చెప్పినవే కాకుండా.. చెప్పని అనేక పథకాలు, కార్యక్రమాలను గడచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారు. అందువల్లనే పార్టీ అధినేతగా సీఎం జగన్ తాజాగా విడుదల చేసిన వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోను కూడా ప్రజలు బలంగా నమ్ముతున్నారు. సర్వజనహితంగా.. సమగ్ర ప్రగతి దీపికగా రూపొందించిన ఈ మేనిఫెస్టోలో వివిధ వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమాన్ని కొనసాగించడం, పెంచడంతో పాటు, పెద్ద ఎత్తున చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా సీఎం జగన్ వివరించారు. పేదలు, మధ్యతరగతి వర్గాలకు మేలు చేకూర్చేలా ఈ మేనిఫెస్టోను రూపొందించారు. విద్యకు మరింత ప్రోత్సాహం అందిస్తామని, అన్నదాతలకు మరింత అండగా నిలుస్తామని, కాపు నేస్తం, అమ్మ ఒడి, రైతు భరోసా వంటి పథకాలకు చెల్లింపులు పెంచుతామని, ఇప్పటికే అమలు చేస్తున్న నవరత్నాలను కొనసాగిస్తామని భరోసా ఇస్తూ విడుదల చేసిన వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోపై ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. సీఎం జగన్ చెప్పిన మాట చెప్పినట్టుగా అమలు చేసి తీరుతారనే నమ్మకాన్నే కనబరిచారు.

మేనిఫెస్టో సూపర్



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోపై ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేనిఫెస్టో చూశాక టీడీపీ, చంద్రబాబుకు కలవరపాటు వచ్చి ఉంటుంది. టీడీపీ ఆరు పథకాలు (సూపర్ సిక్స్) పక్కన పెట్టేసి, ప్రజలను మరోసారి వంచించేందుకు కేజీ బంగారం, బెంజి కారు ఇస్తానని మోసపూరిత వాగ్దానాలు చేసినా ఆశ్చర్యపోనవసరం లేదు. సీఎం కుర్చీ కోసం ఎన్ని అబద్ధాలు ఆడటానికైనా చంద్రబాబు వెనుకాడరు. కుట్రలు, కుతంత్రాలు, అబద్ధాలు ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. నీతికి, నిజాయితీకి సీఎం జగన్ మారు పేరు. చెప్పారంటే చేస్తారంతే. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఏం చెప్పారో నూరు శాతం చేసి చూపారు. పాత పథకాలను కొనసాగిస్తూ, పెన్షన్లను పెంచడం, వైఎస్సార్ చేయూత కింద రూ.1.50 లక్షల వరకూ లబ్ధి చేకూరుస్తామని చెప్పారు. వైఎస్సార్ కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, అమ్మ ఒడి, కల్యాణమస్తు, షాదీ తోఫా కొనసాగింపు, అర్హులెవరైనా ఉంటే ఇళ్ల పట్టాల పంపిణీ కొనసాగింపు, రైతుభరోసా పెంపు, మత్స్యకార భరోసా, వాహనమిత్ర ఇలా అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ, లబ్ధిని పెంచడం నిజంగా సాహసోపేతమైన నిర్ణయం. 2014లో ఎన్నో వాగ్దానాలిచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని పట్టించుకోనందువల్లనే 2019 ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పారు. రానున్న ఎన్నికల్లో కూడా టీడీపీకి అదే రీతిలో గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అఖండ మెజారిటీతో విజయం సాధించడం ఖాయం.

– **మార్గాని భరత్‌రామ్**, ఎంపీ, వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి

మాట నిలబెట్టుకుంటున్నది జగనే



మా స్వయం సహాయక సంఘంలో 10 మంది సభ్యులున్నారు. ఒక్కో సభ్యురాలికి రూ.37 వేల డ్వాక్రా రుణాలు మాఫీ చేశారు. దీంతో గత ఐదేళ్లలో రూ.1.58 లక్షల రుణం మాఫీ అయ్యింది. ఈ నగదును ఇంటి అవసరాలకు వినియోగించుకున్నాం. ఎంతో మంది సీఎంలను చూశాం. ఇచ్చిన మాట తప్పకుండా నిలబెట్టుకునే సీఎం జగన్‌నే చూస్తున్నాం. నా అక్కచెల్లెమ్మలంటూ మా కుటుంబానికి పెద్ద కొడుకులా నిలుస్తూ మా బాగోగులు చూస్తున్నారు. ప్రస్తుత మేనిఫెస్టోలో కూడా మహిళా సంఘాలకు అండగా నిలిచే వాగ్దానం చేశారు.

– **హేమలత**, స్వయం సహాయక సంఘ సభ్యురాలు, బ్రాహ్మణగూడెం, చాగల్లు మండలం

రైతు భరోసాతో సాగుకు అండ



వ్యవసాయ రంగాన్ని సీఎం జగన్ పండగ చేశారు. రైతు భరోసాతో సాగు సమయంలో పెట్టుబడి అందజేస్తున్నారు. నాకు ఎకరం పొలం ఉంది. ఏటా వైఎస్సార్ రైతు భరోసా కింద రూ.13,500 చొప్పున ప్రభుత్వం అందించింది. ఆ నగదు సాగుకు ఎంతో ఉపయోగపడింది. దీనిని రూ.16 వేలకు పెంచుతున్నట్లు సీఎం జగన్ తాజా మేనిఫెస్టోలో ప్రకటించారు. రైతులకు సీఎం ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఇది చెప్పకనే చెబుతోంది. సీఎం జగన్ చెప్పారంటే చేస్తారన్న నమ్మకం రైతుల్లో ఉంది. చంద్రబాబు హయాంలో రైతులను విస్మరించారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారు.

– **దాసరి వెంకటేశ్వరరావు**, రైతు, బ్రాహ్మణగూడెం, చాగల్లు మండలం

'అమ్మ ఒడి'తో పిల్లల్ని చదివించుకుంటున్నా..



మా కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. మా ఇద్దరు పిల్లల్ని చదివించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనేవాళ్లం. సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక అమ్మ ఒడి పథకంతో ఆర్థిక ఆసరా కల్పించారు. నా పిల్లల్ని ప్రభుత్వ బడిలో చదివిస్తున్నా. అమ్మ ఒడి నగదు సైతం అందుతోంది. ఈ నగదును మరో రూ.2 వేలు పెంచుతున్నట్టు మేనిఫెస్టోలో ప్రకటించారు. పెంచిన మొత్తం పిల్లల చదువులకు ఎంతో ఉపయోగపడుతుంది. మా చేతి నుంచి నయా పైసా ఖర్చు లేకుండా పిల్లల్ని చదివించుకునే అవకాశం కల్పించారు. జగనన్న చెప్పారటే కచ్చితంగా చేస్తారన్న నమ్మకం మాలో ఉంది.

– **వేమవరపు భువనేశ్వరి**, బ్రాహ్మణగూడెం, చాగల్లు మండలం

పింఛనే జీవనాధారం



వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ప్రభుత్వం ఇస్తున్న సామాజిక భద్రతా పింఛనే జీవనాధారం. అలాంటి అవ్వాతాతలను సీఎం జగన్ పెద్ద కొడుకులా ఆర్థికంగా ఆదుకుంటున్నారు. నా భర్త చనిపోయారు. నాకు అందుతున్న దివ్యాంగ పింఛను ఎంతో ఉపయోగపడుతోంది. ఇతరులపై ఆధారపడకుండా నెలవారీ సరుకులు కొనుగోలు చేసుకుంటున్నాం. పింఛను మరో రూ.500 పెంచుతారని తెలిసింది. ఇది మాకు మరింత ఉపయోగకరం. సీఎం జగన్ చెప్పారంటే ఎంత కష్టం వచ్చినా చేస్తారు.

– **చింతా సరస్వతి**, పింఛను లబ్ధిదారు, సమిశ్రగూడెం, నిడదవోలు రూరల్

జగనన్నకు రుణపడి ఉంటాం



డ్రైవర్ల బాగోగులు పట్టించుకున్న ముఖ్యమంత్రి జగన్ ఒక్కరే. వాహనమిత్ర పథకంలో భాగంగా ఏడాదికి రూ.10 వేల చొప్పున క్రమం తప్పకుండా అందించారు. ఇది మాకు ఎంతో ఉపయోగపడింది. తాజా మేనిఫెస్టోలో దీనిని కొనసాగిస్తామని ప్రకటించారు. అంతే కాకుండా లారీ డ్రైవర్లు, టిప్పర్ డ్రైవర్లకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేయడం ఆనందంగా ఉంది. ఆటో డ్రైవర్లకు చంద్రబాబు నాయుడు ఎటువంటి మేలూ చేయలేదు. అధికారం కోసం అబద్ధపు హామీలు ఇస్తున్నారు. ఆయనను ప్రజలు నమ్మే పరిస్థితులు లేవు.

– **ఉడుగుల ఉమామహేశ్వరరావు**, ఆటో డ్రైవర్, రాజమహేంద్రవరం

నిఘా.. మరింతగా..

- పోలింగ్ రోజుకు 72 గంటల ముందు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి
- ఎన్నికల పరిశీలకుడి ఆదేశం
- అధికారుల పనితీరు సంతృప్తికరమని కితాబు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మాధవీలత

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): సార్వత్రిక ఎన్నికలు కీలక ఘట్టానికి చేరుకున్నందున అధికార యంత్రాంగం మరింత నిబద్ధతతో, కచ్చితత్వంతో విధులు నిర్వహించాలని, ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై మరింతగా నిఘా పెట్టాలని రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకుడు కె.బాలసుబ్రహ్మణ్యం ఆదేశించారు. ఎన్నికల అధికారులతో కలెక్టరేట్‌లో ఎన్నికల సాధారణ, వ్యయ, పోలీసు పరిశీలకులు శనివారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఎన్నికలు పక్కాగా నిర్వహించేందుకు జిల్లాలో చేపట్టిన ప్రణాళిక, వివిధ బృందాల విధులపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.మాధవీలత తొలుత సమగ్ర సమాచారం అందజేశారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 16,23,149 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 19,754 దివ్యాంగ, 8,294 మంది 85 ఏళ్లు పైబడిన వారు ఉన్నారని వివరించారు. జిల్లాలోని 1,577 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉండేలా రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తనిఖీలు చేశారని చెప్పారు. యువతకు 2, మహిళలకు 7, దివ్యాంగులకు రెండింటితో పాటు 21 ఆదర్శ పోలింగ్ కేంద్రాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలు కోసం 23 బృందాలను నియమించామని, ప్రభుత్వ ఆస్తులపై 41 వేలు, ప్రైవేటు ఆస్తులపై 4,836 కోడ్ ఉల్లంఘనకు సంబంధించిన అంశాలను తొలగించామని చెప్పారు. సీ విజిల్ యాప్ ద్వారా 600 కాల్స్ వచ్చాయని, 457 పరిష్కరించామని, 128 కేవలం సమాచార సంబంధమైనవని తెలిపారు. సువిధా యాప్ ద్వారా 968 అనుమతులకు దరఖాస్తులు రాగా 820 జారీ చేశామని, 116 తిరస్కరించామని, 32 పరిశీలనలో ఉన్నాయని కలెక్టర్ మాధవీలత వివరించారు. ఆర్ఓలు, ఆయా విభాగాల నోడల్ అధికారులు సమగ్ర సమాచారం అందజేశారు.

అనంతరం, ఎన్నికల పరిశీలకుడు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఎన్నికలు పారదర్శకంగా, ఎటువంటి హింసాత్మక ఘటనలకు తావు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఓటింగ్ శాతం పెరిగేలా, ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు వచ్చేలా స్వీప్ కార్యకలాపాలు చేపట్టాలన్నారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) ఓటర్లకు వ్యక్తిగతంగా ఓటర్ స్లిప్పులు అందజేయాలన్నారు. వారి పనితీరును ఆర్ఓలు పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల కార్యకలాపాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముందస్తు సమాచారం అందజేయాలన్నారు. పోటీలో నిలిచే అభ్యర్థులతో ఈ నెల 30న సమావేశం నిర్వహించాలని ఆదేశించారు.


మరో సాధారణ పరిశీలకుడు కమల్ కాంత్ సరోచ్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని, దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్ల స్లిప్‌లో ఎపిక్ సంఖ్య మాత్రమే రాయాలన్నారు. ఉచితాలు, నగదు పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై దృష్టి సారించాలన్నారు.

పోలీసు పరిశీలకుడు బలరామ్ మీనా మాట్లాడుతూ, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత కట్టుదిట్టం చేయాలని, సీసీ కెమెరాలతో 24/7 పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఆటంకాలు లేకుండా చూడాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందస్తుగా బ్యాక్ అప్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. భద్రతాపరంగా అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద వీడియో తీయాలని సూచించారు.

వ్యయ పరిశీలకుడు రోహిత్ నగర్, జై అరవింద్, నితిన్ కురియన్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు ఆడిటింగ్ బృందానికి అందజేయాలని అన్నారు. పత్రికలు, టీవీలు, వివిధ మాధ్యమాల్లో వచ్చే ప్రచార ప్రకటనల ఖర్చులను, సువిధ అనుమతుల ఖర్చులను అందజేయాలని సూచించారు. ఆ ఖర్చులను అభ్యర్థుల ఖాతాలో చూపి, నోటీసు జారీ చేయాలన్నారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ, జిల్లాలో 16 సమీకృత శాఖల ద్వారా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. తనిఖీలు, సీజ్ చేస్తున్న ప్రక్రియను వీడియో తీస్తున్నామని చెప్పారు.

సత్యదేవుని కల్యాణానికి సన్నాహాలు

- వచ్చే నెల 18 నుంచి ఉత్సవాలు
- 24 వరకూ నిర్వహణ
- 19న స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవం
- ఏర్పాట్లపై నేడు సమన్వయ సమావేశం



అన్నవరం: రత్నగిరి వాసుడు, భక్త వరదుడు, అనంత లక్ష్మీ సత్యవతీ సమేతుడైన సత్యదేవుని వార్షిక దివ్య కల్యాణ మహోత్సవాలు వచ్చే నెల 18 నుంచి 24వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించేందుకు ప్రభుత్వ, దేవస్థానం అధికారుల సమన్వయ సమావేశం రత్నగిరిపై ఆదివారం సాయంత్రం నిర్వహిస్తున్నారు. ప్రకాష్ సదన్‌లోని ట్రస్ట్ బోర్డు హాలులో పెద్దాపురం ఆర్‌డీఓ జె.సీతారామారావు అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది. దేవస్థానం తరఫున చేస్తున్న ఏర్పాట్లను ఈఓ కె.రామచంద్ర మోహన్ వివరించనున్నారు. వచ్చే నెల 19న వైశాఖ శుద్ధ ఏకాదశి రాత్రి 9 గంటల నుంచి జరగనున్న సత్యదేవుని దివ్య కల్యాణ మహోత్సవానికి వేలాదిగా భక్తులు తరలి రానున్నందున ఎటువంటి ఏర్పాట్లు చేయాలనే అంశంపై కూడా ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తారు. ఎన్నికల కోడ్ కారణంగా ఈసారి కల్యాణ మహోత్సవాలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులకు కూడా సాధారణ భక్తులకు ఇచ్చే సదుపాయాలు మాత్రమే కల్పించనున్నారు.

మహిళలదే పైచేయి

- తేలిన ఓటర్ల తుది లెక్క
- జిల్లాలో మొత్తం ఓటర్లు 16,23,149
- పురుషులు 7,92,317
- స్త్రీలు 8,30,735



సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): వచ్చే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఓటర్ల తుది లెక్క తేలింది. ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ ప్రక్రియను గత ఏడాది అక్టోబర్‌లో ప్రారంభించారు. మార్పులు, చేర్పులు, సవరణల అనంతరం ఈ ఏడాది జనవరి 22న తుది జాబితా విడుదల చేశారు. అయితే, అర్హులందరికీ ఓటు వేసే అవకాశం కల్పించాలనే లక్ష్యంతో తదనంతరం కూడా కొత్త ఓటర్లను చేర్పించడం, మార్పులు, చేర్పుల ప్రక్రియను కొనసాగించారు. 18 సంవత్సరాలు నిండిన వారిని, ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నాటికి 18 ఏళ్లు వస్తున్న వారిని కూడా ఓటర్లు జాబితాలో చేర్చారు. ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రతి కళాశాలలోనూ అర్హత ఉన్న వారందరినీ ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారు. ఆయా కళాశాలల యాజమాన్యాలను ఇందులో భాగస్వాములను చేశారు. అనంతరం ఈ నెల 25న తుది జాబితా రూపొందించారు. దీని ప్రకారం జిల్లాలో మొత్తం 16,23,149 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 7,92,317 మంది కాగా, మహిళా ఓటర్లు 8,30,735 మంది, ఇతరులు 97 మంది ఉన్నారు. ఓటు హక్కుపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడంతో పాటు స్వీప్ కార్యక్రమాలు కూడా విస్తృతంగా నిర్వహించడంతో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.మాధవీలత తెలిపారు.

నియోజకవర్గం	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం
అనపర్తి	1,06,879	1,15,535	3	2,26,053
రాజానగరం	1,06,879	1,09,606	6	2,16,491
రాజమండ్రి సిటీ	1,28,739	1,38,695	50	2,67,484
రాజమండ్రి రూరల్	1,33,241	1,39,561	24	2,72,826
కొవ్వూరు	89,743	94,388	5	1,841,36
నిడదవోలు	1,04,235	1,09,157	4	2,13,396
గోపాలపురం	1,18,965	1,23,793	5	2,42,763



క్లుప్తంగా

వేర్వేరు రైలు ప్రమాదాల్లో ఇద్దరి మృతి


గుర్తు తెలియని వ్యక్తి

తుని రూరల్: వేర్వేరు రైలు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందినట్టు గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్సై షేక్ అబ్దుల్ మారూఫ్ శుక్రవారం తెలిపారు. తుని మండలం హంసవరం, అన్నవరం మధ్య రైలులో ప్రయాణిస్తూ జారిపడడంతో గుర్తు తెలియన వ్యక్తి (45) మృతి చెందాడన్నారు. ఇతని శరీరంపై తెలుపు రంగుపై నల్ల చుక్కల చొక్కా, సిమెంట్ రంగుపై నలుపు అడ్డగీతల ఫ్యాంట్ ఉందన్నారు. కుడి మోచేయిపై ఎస్‌హెచ్‌హెచ్ అనే పచ్చబొట్టు ఉంది. మృతదేహాన్ని తుని ఏరియా ఆస్పత్రిలో భద్రపర్చారు. అదేవిధంగా తుని ఏరియా ఆస్పత్రిలో మరో గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై మారూఫ్ తెలిపారు. రైలు నుంచి జారిపడి తీవ్ర గాయాలతో ఉన్న వ్యక్తిని 108 అంబులెన్సు సిబ్బంది ఆసుపత్రిలో చేర్చారన్నారు. చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందడంతో జీఆర్‌పీకి సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా గుర్తిస్తే 94948 87786 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

డివైడర్‌ను ఢీకొన్న బైక్

కుమార్తె మృతి, తండ్రికి గాయాలు


గాయపడిన సురేష్‌ను అంబులెన్స్‌లో ఏలూరు ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

నల్లజర్ల: బైపాస్ రహదారిపై దూబచర్ల వద్ద శనివారం సాయంత్రం బైక్ డివైడర్‌ను ఢీకొన్న సంఘటనలో ఓ బాలిక మృతి చెందగా, బైక్ నడుపుతున్న తండ్రి గాయాలతో బయటపడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. కొయ్యలగూడెం మండలం కుంతలగూడేనికి చెందిన కోమటి సురేష్ గత కొంత కాలం కిందట అత్తవారిల్లు నల్లజర్ల మండలం అయ్యవరం వచ్చి నివాసం ఉంటున్నాడు. వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శనివారం దేవరపల్లి మండలం చిన్నయగూడెంలో బంధువుల ఇంటికి సురేష్ తన బైక్‌పై రెండో కుమార్తె హర్షిణి (8)తో కలసి వెళ్లాడు. సాయంత్రం 4 గంటల సమయంలో తిరిగి ఇంటికి వస్తుండగా దూబచర్ల వద్ద బైపాస్ రహదారిపై డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ సంఘటనలో హర్షిణికి తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సురేష్‌కు తీవ్ర గాయాలు కాగా హైవే అంబులెన్స్‌లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు నల్లజర్ల ఎస్‌ఐ వెంకటసురేష్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

రేషన్ బియ్యం స్వాధీనం

రావులపాలెం: అక్రమంగా తరలిస్తున్న 3,600 కిలోల రేషన్ బియ్యాన్ని పట్టుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై ప్రేమ్‌కుమార్ శనివారం తెలిపారు. గోపాలపురం జాతీయ రహదారిపై వ్యవసాయ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, సిద్ధాంతం వైపు నుంచి రావులపాలెం వైపు వస్తున్న వ్యాన్‌లో పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్నట్టు గుర్తించామన్నారు. వాటిని సీజ్ చేసి వ్యాన్‌లో ఉన్న డ్రైవర్, యాజమానిపై కేసు నమోదు చేశామన్నారు.

పెన్‌టాస్టిక్

- ప్రతి విద్యార్థికీ పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్
- పిల్లల భవిష్యత్‌కు ఇదే కీలకం
- ఇప్పటికే పూర్తయిన ఆన్‌లైన్ ప్రక్రియ



రాయవరం: ఇప్పటి వరకూ ప్రతి విద్యార్థికి చైల్డ్ ఐడీని రాష్ట్ర విద్యా శాఖ కేటాయించింది. దీని ఆధారంగా ఆ విద్యార్థి ఏ పాఠశాలలో, ఏ తరగతి చదువుతున్నదీ ఆన్‌లైన్‌లో తెలుసుకునే వెసులుబాటు ఉంది. ఇకపై చైల్డ్ ఐడీ స్థానంలో పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్ (పెన్) వచ్చింది. పాఠశాలలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్ కేటాయిస్తున్నారు. ఇప్పటికే అడ్మిషన్ పొందిన విద్యార్థులకు పెన్ కేటాయించగా, వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు పొందగానే వారికి పెన్ ఇస్తారు. ప్రతి విద్యార్థికి సంబంధించిన అన్ని వివరాలు పెన్‌కు అనుసంధానం చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థి దశలో పెన్ నంబర్ కీలకం కానుంది.

సులువుగా అడ్మిషన్లు

గతంలో ఒక విద్యార్థి ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలలో అడ్మిషన్ పొందాలంటే టీసీ, రికార్డు షీట్, ఆధార్ కార్డు వంటి సర్టిఫికెట్లు అవసరమయ్యేవి. ఇకపై వేరే పాఠశాలలో అడ్మిషన్ పొందాలంటే పెన్ ఆధారంగా సులువుగా అడ్మిషన్ పొందే వీలుంటుంది. ఉదాహరణకు ప్రాథమిక పాఠశాల నుంచి ఐదో తరగతి ఉత్తీర్ణత అనంతరం ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ పొందాలంటే ఏ విధమైన సర్టిఫికెట్లు అవసరం లేకుండా పెన్ ఆధారంగా ఈజీగా చేరవచ్చు. విద్యార్థి చేరాలనుకునే పాఠశాలకు పెన్ ఆధారంగా ఆన్‌లైన్‌లో బదిలీ చేస్తారు. ఇలా ఎటువంటి జాప్యం లేకుండా, తల్లిదండ్రులు కోరిన పాఠశాలకు ఏ విధమైన కష్టం లేకుండా అడ్మిషన్ పొందవచ్చు. కొత్తగా ఒకటో తరగతిలో చేరే విద్యార్థులకు మాత్రం అడ్మిషన్ పొందిన అనంతరం పెన్ కేటాయిస్తారు.

జిల్లాల్లో పరిస్థితి ఇదీ..

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 17,258 మంది, తూర్పుగోదావరి జిల్లాలో 20,164, కాకినాడ జిల్లాలో 23,379 విద్యార్థులను మ్యాపింగ్ చేయాలని లక్ష్యం నిర్ధారించుకుని ఈ నెల 25వ నాటికి పూర్తి చేశారు. కోనసీమ జిల్లాలో 2వ తరగతి అనంతరం 3వ తరగతిలోకి 216 పాఠశాలల నుంచి 1,524 మంది విద్యార్థులను, అలాగే 5 నుంచి 6వ తరగతికి 1,146 పాఠశాలల నుంచి 13,382 మంది విద్యార్థులను, 7 నుంచి 8వ తరగతికి 131 పాఠశాలల నుంచి 1,334 మందిని, 8 నుంచి 9వ తరగతికి 57 పాఠశాలల నుంచి 855 మంది విద్యార్థులను మ్యాపింగ్ చేశారు. ఎటువంటి సర్టిఫికెట్లు, టీసీ, రికార్డు షీటు లేకుండానే కేవలం తల్లిదండ్రుల అనుమతితో మ్యాపింగ్‌ను పూర్తి చేశారు.

పూర్తయిన మ్యాపింగ్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో విద్యార్థుల మ్యాపింగ్ ప్రక్రియ ప్రధానోపాధ్యాయులు పూర్తి చేశారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులు హయ్యర్ క్లాస్ అనంతరం వేరే పాఠశాలలో చేరాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఒక పాఠశాలలో ఒకటి, రెండు తరగతులు ఉంటే, రెండో తరగతి విద్యార్థులను మూడో తరగతిలో వేరే పాఠశాలలో చేరాల్సి ఉంటుంది. ఈ సందర్భంలో విద్యార్థులకు అనువైన పాఠశాలల్లో, తల్లిదండ్రుల అనుమతితో చేర్చాలి. విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ నెలలోనే ఏ విద్యార్థి ఏ పాఠశాలలో తదుపరి తరగతి జాయిన్ అయ్యేందుకు ఆసక్తి చూపుతున్నారో ఆ పాఠశాలకు మ్యాపింగ్ చేశారు.

సమర్థవంతంగా పూర్తి చేశాం



విద్యార్థుల మ్యాపింగ్ ప్రక్రియను గడువులోగా సమర్థవంతంగా పూర్తి చేశాం. దీనికి సంబంధించిన ఆదేశాలను పాఠశాల స్థాయి వరకూ ఇచ్చి నిరంతరం మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించారు. పాఠశాల స్థాయిలో లక్ష్యం మేరకు మ్యాపింగ్ ప్రక్రియను సమష్టిగా నిర్వహించాం.

–ఎం.కమలకుమారి, డీఈఓ, అమలాపురం

నూతన మార్పులపై అవగాహన పెంచుకోవాలి


ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ సెమినార్‌లో రాష్ట్ర హైకోర్టు జడ్జి హరినాథ్

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ప్రస్తుత రోజుల్లో ఐటీ, జీఎస్టీ ట్యాక్స్ అసెస్‌మెంట్ తదితర రంగాల్లో వచ్చిన నూతన మార్పులపై అవగాహన పెంచుకోవాలని ఏపీ హైకోర్టు జడ్జి జస్టిస్ ఎస్.హరినాథ్ తెలిపారు. కాకినాడలోని దంటు కళాక్షేత్రంలో శనివారం ఆలిండియా ట్యాక్స్ ఫెడరేషన్ ప్రాక్టీషనర్స్, ఏపీ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్యాక్స్ ప్రాక్టీషనర్స్‌కు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ కోవిడ్ కారణంగా డిజిటల్ పేమెంట్స్ పెరిగాయని, డిజిటల్ పేమెంట్స్‌లో భారతదేశం తొలి స్థానంలో ఉందన్నారు. ట్యాక్స్ ప్రాక్టీషనర్స్, ఛార్టెడ్ అకౌంటెంట్లు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారన్నారు. ట్యాక్స్ బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సీతాపతిరావు మాట్లాడుతూ డిగ్రీ చదివి ఈ వృత్తిలోకి వచ్చేవారికి తమ అసోసియేషన్ ద్వారా శిక్షణ ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీ ట్యాక్స్ బార్ అధ్యక్షుడు ఎంవీజేవీ కుమార్, జనరల్ కార్యదర్శి రాజు, సభ్యుడు భానుజీరావు పాల్గొన్నారు.

వాడపల్లి.. భక్తులతో శోభిల్లి


ప్రత్యేక అలంకరణలో వాడపల్లి వేంకటేశ్వరస్వామి


ఆలయం వద్ద భక్తుల కోలాహలం

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసింది. గోవింద నామస్మరణతో ఆలయం మార్మోగింది. ఉదయం స్వామివారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో వేంచేసి ఉన్న వేంకటేశ్వర స్వామివారి క్షేత్ర పాలకుడు అన్నపూర్ణా సమేత విశ్వేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామివారి కల్యాణోత్సవాలు తిలకించే, ఏడు వారాల నోము ఆచరించే భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం రద్దీగా మారింది. ఎలక్షన్ జనరల్ పరిశీలకుడు ప్రదీప్‌కుమార్ వాడపల్లి వేంకటేశ్వరస్వామి, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆయా ఆలయాల వద్ద సిబ్బంది స్వాగతం పలికి స్వామివారి చిత్రపటాలు, ప్రసాదాలను అందజేశారు. ఈ ఏర్పాట్లను డిప్యూటీ కమిషనర్, ఆలయ ఈఓ భూపతిరాజు కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు. అనంతరం వాడపల్లి ఆలయ ఈఓ కిశోర్‌కుమార్ మాట్లాడుతూ స్వామివారికి ప్రత్యేక దర్శనం, అన్నప్రసాద విరాళాలు, వివిధ సేవలు, లడ్డూ విక్రయం, ఆన్‌లైన్ ద్వారా సుమారు రూ 33,38,934 ఆదాయం సమకూరిందన్నారు. ఆలయం వద్ద ఏర్పాటైన అన్న సమారాధనలో వేలాది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

శనైశ్చరునికి తైలాభిషేకాలు


మందపల్లి శనైశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కొత్తపేట: మండలంలోని మందపల్లిలో శనిదోష నివారణకు ప్రసిద్ధి చెందిన ఉమా మందేశ్వర (శనైశ్చర) స్వామిని శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించి ప్రత్యేక పూజలు, తైలాభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి ప్రాతఃకాల అర్చన అనంతరం భక్తులు తైలాభిషేకాలు, సర్వదర్శనాలు చేసుకున్నారు. దేవస్థానం ఏసీ అండ్ ఈఓ కె.విజయలక్ష్మి భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు. టిక్కెట్లు, వివిధ సేవల ద్వారా రూ.97,751 ఆదాయం వచ్చినట్లు ఈఓ మూర్తి తెలిపారు. అలాగే అన్నప్రసాద పథకానికి పలువురు భక్తుల ద్వారా విరాళాల రూపంలో మరో రూ.30,770 ఆదాయం వచ్చినట్టు దేవస్థానం ఈఓ తెలిపారు. సిబ్బంది, పలువురు గ్రామస్తులు అన్నప్రసాద సేవలో పాల్గొన్నారు.

సరదాగా స్నానానికి వెళ్లి..

సముద్రంలో ఇంజినీరింగ్ విద్యార్థి మృతి


సురేంద్రవర్మ

కాకినాడ రూరల్: మండలంలోని నేమాం వద్ద సముద్ర స్నానానికి వెళ్లిన జేఎన్‌టీయుకేలో ఇంజినీరింగ్ ఫైనలియర్ విద్యార్థి సరిపెళ్ల సురేంద్రవర్మ (21) మృతి చెందాడు. తిమ్మాపురం పోలీసుల వివరాల ప్రకారం.. కాకినాడ జేఎన్‌టీయూలో సీఎస్‌ఈ బ్రాంచ్ ఫైనలియర్ విద్యార్థులు సుమారు 25 మంది నేమాం వద్ద బీచ్‌లో స్నానాలు చేసేందుకు శనివారం వెళ్లారు. వారంతా సముద్ర స్నానం చేస్తుండగా సురేంద్రవర్మ కొద్దిగా లోపలకు వెళ్లడంతో కెరటాల తాకిడికి కొట్టుకుపోయాడు. కొద్దిసేపటికే స్థానికులు, మత్స్యకారుల సహకారంతో సురేంద్రవర్మను బయటకు తీసి గొడారిగుంట వద్ద ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు.

అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయినట్టు వైద్యులు నిర్ధారించారు. కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి గ్రామానికి చెందిన సురేంద్రవర్మ మృతితో తోటి విద్యార్థులు విషాదంలో మునిగిపోయారు. ఇంజినీరింగ్ ముగించుకుని తమకు చేయూతగా నిలుస్తాడని వెయ్యికళ్లతో ఎదురుచూస్తోన్న సురేంద్రవర్మ తండ్రి విశ్వనాథ్, తల్లి, బంధువులు ఒక్కసారిగా విషయం తెలుసుకుని దుఃఖ సాగరంలో మునిగిపోయారు. తమ బిడ్డ సముద్ర స్నానానికి వెళ్లి చనిపోయినట్టు సమాచారం అందుకున్న తల్లిదండ్రులు సొమ్మసిల్లారు. ఈ మేరకు తిమ్మాపురం ఎస్సై రవీంద్ర బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఐస్‌క్రీమ్ తయారీ యూనిట్లపై విజిలెన్స్ దాడి

ధవళేశ్వరం: గ్రామంలోని రెండు ఐస్‌క్రీమ్ తయారీ యూనిట్లపై శనివారం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. శ్రీ వెంకటేశ్వర ఫుడ్స్‌ను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు ప్యాకింగ్ లైసెన్స్ లేకపోవడం, స్టాంప్ లేని 30 కిలోల తూకం యంత్రాన్ని వినియోగించడం, మెండెటరీ డిక్లరేషన్ లేకపోవడం గుర్తించి లీగల్ మెట్రాలజీ అధికారులు మూడు కేసులు నమోదు చేశారు. సత్య సాయి ఫుడ్ ప్రొడక్ట్సను తనిఖీ చేసిన అధికారులు గడువు ముగిసిన ఆరు ఆర్టిఫిషియల్ ఫ్లేవర్ ఎమల్షన్ బాటిళ్లను సీజ్ చేశారు. విజిలెన్స్ డీఎస్పీ పి.ముత్యాల నాయుడు మాట్లాడుతూ ఐస్‌క్రీమ్ తయారీ దారులు స్వీట్‌స్టాల్స్, రెస్టారెంట్ల యాజమాన్యాలు వాటి పరిసరాలు కిచెన్‌లు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల సూచనల మేరకు వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. తనిఖీల్లో విజిలెన్స్ అధికారులు నాగ వెంకటరాజు, భార్గవ్ మహేష్, జగన్నాథరెడ్డి, నవీన్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ, రెవెన్యూ, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

నేడూ విద్యుత్ బిల్లుల చెల్లింపులు

రాజమహేంద్రవరం సిటీ: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లోని విద్యుత్ బిల్లుల వసూళ్ల కౌంటర్లు పని చేస్తాయని ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ టీవీఎస్ఎన్ మూర్తి తెలిపారు. ఆయా జిల్లాల్లోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలతో పాటు, ఏపీఈపీడీసీఈఎల్ సెక్షన్ ఆఫీస్ కలెక్షన్ కౌంటర్లు, ఏటీపీ సెంటర్లలో సైతం చెల్లింపులు చేయవచ్చన్నారు.

కాలువలో దూకిన వృద్ధుడు!

కడియం: మండలంలోని వేమగిరి వద్ద కాకినాడ కెనాల్‌లోకి ఒక వృద్ధుడు దూకేశాడు. అటుగా వెళుతున్న వారు అతడిని రక్షించారు. కడియం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 55 ఏళ్ల వ్యక్తి శనివారం మధ్యాహ్నం కాకినాడ కెనాల్‌లోకి దూకాడు. అటుగా వెళుతున్న కొప్పిశెట్టి జయప్రకాష్, గ్రంధి రాజు వెంటనే కాలువలోకి దిగి అతడిని రక్షించారు. అనంతరం ఆటోలో కడియం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతున్నాడు. అతడు వివరాలు చెప్పలేకపోతున్నాడని, ఎటువంటి గుర్తింపు కార్డులు లేవన్నారు. వృద్ధుడిని ఎవరైనా గుర్తిస్తే కడియం పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

WANTED

■ Wanted Vehicles : Belero & Equivalent వాహనాలు అద్దె బేసిస్ పైన ప్రముఖ కంపెనీకి 5 సంవత్సరాల లోపు వాహనములు కావలెను © 86885 93200 [B-3320]

Education

TUTIONS

■ M.CET, NEET, క్రాష్ కోర్సు, ఇంటర్ ఫెయిల్ అయిన వారు 100% పాస్ కోచింగ్ బెటర్‌మెంట్, న్యూజాయినర్స్, MPC, C జావా, బి.టెక్, స్పోకెన్ ఇంగ్లీష్, Cont : B.టెక్ అకాడమీ, రాజమండ్రి. © : 92472 46181 [R-432]

Real Estate

పంట పొలం అమ్మబడును

■ కాకినాడ జిల్లా కత్తిపూడి దగ్గరలో 70 సెంట్లు పంట పొలం అమ్మకంనకు కలదు. కొనుటకు ఆసక్తి గల వారు వివరాలకు సంప్ర॥ రాజు © 80080 05242 [O-191534]

HOUSE FOR SALE

■ కాకినాడ, ఇంద్రపాలెం, తారకరామా నగర్‌లో డో. నెం. 2-208/1 వెస్ట్ ఫేసింగ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ 121.20 గజాల్లో 2 బెడ్ రూమ్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మబడును. Negotiale © : 90005 25606 [R-2135]

BUILDING FOR SALE

■ రాజమండ్రి మెయిన్‌రోడ్, ఆకృతి షోరూం దగ్గర, వీరాంజనేయ ఎలక్ట్రికల్ - ఇంజనీరింగ్ వర్క్స్ వెనుక 108 చ॥గ॥లో గల బిల్డింగ్ స్థలము రేటుకే అమ్మకం. Cont 9393283398 [C-718494]

■ మాధవపట్నం సాయిబాబా గుడి దగ్గర S/E కార్నర్‌లో 130 గజాలు బిల్డింగ్ గృహ ప్రవేశంకు సిద్ధంగా ఉంది. & జగన్నాథ ఆశ్రమం దగ్గర North/F 140 గజాలులో 2 బిల్డింగ్స్ కన్స్‌ట్రక్షన్ జరుగుచున్నవి. ఫోన్ : 73372 75557, 99482 25333 [V-2473]

LAND FOR SALE

■ కాజులూరు మండలం, తనుకువాడ గ్రామం చేర్చి 2 ఎకరాలు పంట పొలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9346731127 [G-8356]

SITE FOR SALE

■ మోరంపూడి-నామవరం(రాజమండ్రి) మెయిన్‌రోడ్‌ని ఆనుకుని 2300 చ॥గ॥ రెసిడెన్షియల్ / వాణిజ్య భవన నిర్మాణాలకు అనువైన స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్ : 93464 50602, 91107 42666 [V- 2497]

■ తణుకు రైల్వేస్టేషన్ & Bus స్టాండ్‌కు దగ్గరలో తూర్పు ఫేసింగ్ 155 చ॥గ॥ల స్థలం & Bypass రోడ్డుకు దగ్గరలో పడమర ఫేసింగ్ 198 చ॥గ॥ అమ్మకం. డైరెక్ట్ © 98660 98144 / 90106 16869 [B-3245]

Sale / Lease

3 Storied "L" shaped Building 25,000 Sft. (approx) in an extent of nearly 1200 Sq Yds near Pratap Nagar Bridge, adjacent to Kakinada - Samalkot Highway in Kakinada is for Sale/Lease. Suitable for Schools, Colleges, Hostels, Nursing Home, Nursing Colleges etc.
© 9848931113

RENT

■ Kakinada, Ayodya Nagar Duplex House for Rent Commercial, (Bank / Offices) 4 Rooms + Big Hall + Kitchen, 3100 Sq. Feet Area. © : 98483 50298, 80192 73599 [R-2134]

PLOT FOR SALE

■ కాకినాడ, వెంకటనగర్‌లో W/F 500 గజాలు, మెయిన్‌రోడ్ చందన్‌బ్రదర్స్ ఎదురుగా కమర్షియల్ కాంప్లెక్స్, కత్తిపూడి హైవేకి 10 ఎకరాలు, పెద్దాపురం గుర్రాల సెంటర్‌కి దగ్గరలో DTCP స్థలములు అమ్మకము. © : 95500 58067 [R-35]

■ రాజమండ్రి, నారాయణపురం KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చ॥గ॥ గల స్థలం అమ్మకమునకు కలదు. సెల్ : 80748 57055 [R-2125]

■ కాకినాడ మధుర నగర్ లక్ష్మీ గణపతి గుడి దగ్గర 340'గ'E. నడకుదురు పెట్రోల్ బంక్ ఎదురువీధిలో 205 'గ'W. చీడిగ గుడాల సత్రం 132 'గ'N. 9246693388 [C-718478]

■ రాజమండ్రి-కంబాల చెరువు వీరభద్రపురం టౌన్ హైస్కూల్ ఎదురుగా తక్షణం ఇంటి నిర్మాణమునకు S/F 29x70=223 చ॥గ॥ స్థలం క్లియర్ సేల్ డీడ్‌తో అమ్మకం చ॥గ॥ రూ.58 వేలు.© : 94404 43515 [R-446]

TO-LET

■ కాకినాడ సూర్యనారాయణపురం, బుర్రా వారి వీధిలో 2nd ఫ్లోర్ 1BHK సిట్ అవుట్ మరియు అన్ని సదుపాయాలతో పోర్షన్ అద్దెకు కలదు. © : 99482 89038 [R-15719]

Services

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మిషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు. 9310515624, 8800496710 [G-1468]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ముత్తూట్, మణప్పురం ఏ ఇతర సంస్థలలో తాకట్టులో ఎక్కడ ఉన్నా విడిపించి ఆ రోజు మార్కెట్ రేట్ ప్రకారం కొనబడును. © : 98491 38626 [R-1151737]

Wanted

■ రాజమండ్రి ILTD Junction రైతు బజార్ ఎదురుగా ఉన్న ప్రముఖ మిల్క్ డైరీ షాప్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. వయసు 18 to 35 సం॥ Cont: © : 92465 50443 [R-1154953]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 90596 63584, 95026 15217 [M-1185052]

■ Computer Operator-3 Nos (M/F) Age: 30 below, Location : RJY Morampudi, Timing : 9.30 to 6.00 PM. Qly : Inter to Degree, Sal : 8000 to 9,000. © : 91007 75552 [R-6673]

■ స్టేట్ బ్యాంక్ లైఫ్, రాజమండ్రిలో ఉద్యోగ నియామకాలు. అర్హత: డిగ్రీ, వయస్సు: 30 సంవత్సరాలు ఆపైన స్త్రీ/పురుషులు ఆసక్తిగల అభ్యర్థులు సంప్రదించండి. © : 94905 94545 [R-941]

■ కాకినాడ సర్పవరం జంక్షన్ వద్ద ఆఫీసులో 1) కంప్యూటర్ వర్క్‌లేడీ 2) జ్యూస్ & చెరుకు రసం బాయ్ 3) ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌కి వంటవారు, హెల్పర్స్ 4) పొలంలో పనిచేయుటకు ఆడ, మగ జంట కావలెను. © : 99493 43008 [R-29]

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ పెద్దాపురం & గొల్లప్రోలులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం, PF & ESI కలదు. 8 hrs. డ్యూటీ సంప్ర. © : 94924 84565 [R-32]

■ రోజుకు రూ.2,000/-+ భోజనం, టిఫిన్ ఫంక్షన్ జరిగే రోజులలో మాత్రమే. ప్లంబర్, ఎలక్ట్రీషియన్ కావలెను. Cont: శ్రీదేవి గ్రాండ్ ఫంక్షన్ హాల్, కాకినాడ రోడ్, జి.మామిడాడ. © : 73966 14017. [R-12]

■ HH హోమ్‌కేర్ సర్వీసెస్: శ్రీమంతుల ఇళ్ళలో పని చేయుటకు, పెద్దవారిని, పిల్లలను, పేషంట్లను 24/7 చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. జీ:15k-18k భోజనము,రూముఉచితం.©9154802910, 9154802911 [G-20]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph:7995365999 [HA-70]

■ తన్మయా ఓల్డేజ్ హోమ్, పైపుల రోడ్, విజయవాడ. మా హోమ్‌లలో ఉండి పనిచేయుటకు అనుభవంగల ఆడ, మగ వర్కర్లు, వంట మనుషులు కావలెను. వయస్సు : 20-50 సం॥. 9652423559, 9573000987 [H-799943]

■ హైదరాబాద్‌లో ఒంటరిగా నివసిస్తున్న ఒక వృద్ధుడికి ఇంటి పనిచేయడానికి ఏ బాదరాబంది లేని 45 సంవత్సరాల వయస్సు గల ఒక మహిళ కావలెను. Ph: 6309331047 [HA-14258]

■ గృహిణులకు శుభవార్త: ఇంటి వద్ద నుండే కంప్యూటర్ శిక్షణ పొంది, ప్రముఖ సంస్థలలో Work From Home ఉద్యోగాలు సాధించండి. Ph: 9063782378/ 9063601737 [HA-1106]

■ హైదరాబాద్‌లో కొత్తగా ప్రారంభించిన ఫుడ్ బిజినెస్ కొరకు ఫ్రాంచైజ్ మరియు ఇన్వెస్టర్స్ (పెట్టుబడిదారులు) కావలెను. Ph: 8500854710 [H-799745]

■ పైడాకాలేజీ పటవలలో పని చేయుటకు Tele-Callers, PRO's, Comp. Operators కావలెను. జీతం: 10K - 15K. ఫోన్: 7382456539 [HA-00623]

■ పంజాగుట్టలోని హాస్టల్‌లో పని చేయుటకు అనుభవం గల భార్య / భర్త కావలెను. (మంచి జీతం + భోజనం + వసతి ఫ్రీ) సంప్ర: 9949633117 [H-804934]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ:18K. Ph: 9640400073 / 9160900024 [HA-78]

■ తణుకు దగ్గర ఉండ్రాజవరం గ్రామంలో HPCLఆయిల్ బంకు నందు పెట్రోల్ మరియు డీజిల్ వాహనాల్లో నింపుటకు Boys / Girls కావలెను. సంప్ర: 9652800333 [C-718500]

■ SBCO కంపెనీలో EGDలో పనిచేయుటకు 50 మంది స్త్రీ/పు॥ కావలెను. అర్హత: 10th, Inter, Degree, Diploma శిక్షణ కాలంలో 9000 తరువాత 25000 సంపాదించే సువర్ణ అవకాశం. ఇంటర్వ్యూ ఈ రోజు రేపు. సంప్ర॥ 9901996798 [WA-7516]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9985193111,9573633520. [M-1233969]

■ TATA ACE పై పనిచేయుటకు డ్రైవర్ కావలెను. జీతం : రూ.15,000/- నుండి రూ.18,000/- వరకు Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. © : 94909 98888. [R-11]

■ Wanted Teachers & Lecturers : To Teach For School & College All Subjects in our Instututions Attend Interview with All Original Certificates at 9.30 am, Attractive salaries offered, Bala Manikanta E.M School, Dwarapudi, Cont: 9494656142 [C-800202]

■ బజాజ్ ఫైనాన్స్ నందు తుని పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు కలక్షన్ మేనేజర్, కలక్షన్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. 10th నుండి డిగ్రీ వరకు 30 సంవత్సరముల లోపు యువకులు అర్హులు. సంప్ర : చింతల వరహాల బాబు, ఏరియా కలక్షన్ మేనేజర్. ఫోన్ : 94411 06749 [V- 823784]

■ Wanted Male Marketing Vice Principals and Female Hostel incharges. Qualification: Any Degree and Office Assistants. Qualification : Tenth / inter Age Limit: 25 ro 45years. Salary: 10,000/- to 20,000/- Location: Rajahmundry. Contact: 92487 33370 [G-5286]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra

రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02838,
తుని - 90109 67896, జగ్గంపేట - 99482 85589 యానాం - 90101 11140,
అమలాపురం-9705347414, 9705346456, 9848648081, 9010299082,
మండపేట: సెల్ : 99516 02941, 08855-233559,
రామచంద్రపురం: సెల్: 99516 02936

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010